ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 04.10.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం ఆరోపణలపై దర్యాప్తు సరిపేందుకు స్వతంత్ర ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఈరోజు ఆదేశించింది.
2. కేంద్ర ప్రభుత్వం ద్రవ్య క్రమశిక్షణకు కట్టుబడి ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు.
3. హైదరాబాద్లో ఇళ్ల యజమానులకు నోటీసులు ఇవ్వడం మొదలైన చట్టపరమైన నిబంధనలకు కట్టుబడకుండా ఎందుకు కూల్చివేత లు కొనసాగిస్తున్నారో నాలుగు వారాల్లోగా జవాబు ఇవ్వాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది
4. మనదేశంలో పునర్వినియోగ ఇంధన రంగంలో మొత్తం ఉద్యోగాల సంఖ్య పదిలక్షలకు చేరుకుందని పునర్వినియోగ ఇంధన మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

**TIRUPATI HEARING:**

తిరుమల ఆలయంలో ప్రసాదం లడ్డూల్లో కల్తీ నెయ్యి వాడకం గురించి వచ్చిన ఆరోపణలపై ప్రత్యేక స్వతంత్ర జరిపించాలని సుప్రీంకోర్టు ఈరోజు ఆదేశించింది . ఈ స్వతంత్ర సిట్ బృందంలో ఇద్దరు సిబిఐ అధికారులు ఇద్దరు ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారులు , భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ సీనియర్ అధికారి ఒకరు సభ్యులుగా ఉంటారు. సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఈ దర్యాప్తు జరుగుతుంది . ఈ కేసు పై దాఖలైన వివిధ పిటిషన్లపై ఈరోజు విచారణ జరుపుతూ అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యవహారంపై వచ్చిన ఆరోపణలు ప్రత్యారోపణలపై తనకు ప్రత్యేకంగా ఎటువంటి అభిప్రాయం లేదని కోర్టు నిర్ణయాన్ని రాజకీయ పోరాటాలకు కారణంగా వాడుకోరాదని స్పష్టం చేసింది. తిరుమల భక్తులు కోట్లాది మంది మనోభావాలను దృష్టిలో ఉంచుకునే తాను ఈ ఉత్తర్వులు జారీచేస్తున్నట్టు తెలియజే సింది. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు సుబ్రహ్మణ్యం స్వామి , రాజ్యసభ ఎంపీ తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, చరిత్ర కారుడు విక్రమ్ సంపత్ , ఆధ్యాత్మిక ప్రవచనకర్త దుష్యంత్ శ్రీధర్ తో సహా అనేకమంది దాఖలు చేసిన వివిధ పిటిషన్లపై కోర్టు ఈరోజు విచారణ జరిపింది.

NSD

**VHP:**

తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం పైన స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల విశ్వహిందూ పరిషత్ హర్షం ప్రకటించింది . VHP జాతీయ ప్రతినిధి డాక్టర్ రావినూతల శశిధర్ ఒక ప్రకటన చేస్తూ ఈ వివాదం వెలుగులోకి వచ్చిన నాటి నుంచి విశ్వహిందూ పరిషత్ స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతోందని చెప్పారు.

PN

**REV. SITHARAMAN-KAUTILYA:**

కేంద్ర ప్రభుత్వం ద్రవ్య క్రమశిక్షణ పాటించేందుకు కట్టుబడి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు. న్యూఢిల్లీలో ఈ ఉదయం కౌటిల్య ఆర్థిక సదస్సు 2024లో మాట్లాడుతూ ఆర్థిక మంత్రి 20204 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 5.6% ఉండగా 2025లో ఇది 4.9 శాతానికి తగ్గుతుందని అంచనా వేస్తున్నారని చెప్పారు. ద్రవ్య క్రమశిక్షణకు కట్టుబడి ఉండడం వల్ల సత్ఫలితాలు సాధించడమే కాకుండా అర్థ వ్యవస్థలో రుణాలు తీసుకోవలసిన ఖర్చు తగ్గుతుందని ఆర్థిక మంత్రి చెప్పారు . పేదలు , మహిళలు, యువజనులు , రైతులు, అతిపెద్ద భాగస్వాములను భారత్ దిశగా సాగే పెరుగుదల ప్రయాణంలో ముఖ్యమైన లబ్ధిదారులని ఆమె అన్నారు . 2047 నాటికి వికసిత భారత్ కేవలం భారతీయులకు సౌభాగ్యం తెచ్చి పెట్టడమే కాక చైతన్యవంతమైన ఆలోచనలు సాంకేతిక పరిజ్ఞానాలు , సంస్కృతికి కేంద్రంగా మారి ప్రపంచానికి కూడా ప్రయోజనం కలిగిస్తుందని నిర్మల సీతారామన్ అన్నారు.

NSD

KTR:

రాష్ట్రంలో వంద శాతం రుణమాఫీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన డొల్ల మాటలేనని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విమర్శించారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి రుణమాఫీ కాలేదన్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటనతో ఈ విషయం బయట పడిందంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఓ వైపు డిసెంబర్ 9న ఏక కాలంలో చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం 10 నెలలైనా ఇంకా 20 లక్షల మందికి అందించకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. 2 లక్షల రూపాయల లోపు రుణమాఫీ పూర్తయిపోయిందన్న ప్రకటన నయవంచనేనని ఆరోపించారు.

X

**HC-HYDRA:**
దసరా పండుగ సమయంలో హైడ్రా కూల్చివేత కార్యకలాపాలను నిలుపు చేసేందుకు తెలంగాణ హైకోర్టు ఈరోజు నిరాకరించింది . అయితే హైదరాబాద్లో ఇళ్ల యజమానులకు నోటీసులు ఇవ్వడం మొదలైన చట్టపరమైన నిబంధనలకు కట్టుబడకుండా ఎందుకు కూల్చివేత లు కొనసాగిస్తున్నారు. నాలుగు వారాల్లోగా జవాబు ఇవ్వాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ శ్రీనివాసరావు లతో కూడిన హైకోర్టు ధర్మాసనం డాక్టర్ కె ఏ పాల్ దాఖలు చేసిన ప్రజాహిత పిటిషన్ పై స్పందిస్తూ హైదరాబాదులో కూల్చివేతలను నిలుపు చేస్తూ హైడ్రా పై ఆంక్షలు విధించాలన్న పిటీషనర్ విజ్ఞప్తిని తోసిపుచ్చింది . ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ నోటీసులు పంపింది.
DESK

LETTER:
హైదరాబాదులోని అజీజ్ నగర్ లో ఉన్న తన ఫామ్ హౌస్ బఫర్ జోన్ లేదా ఎఫ్ టి ఎల్ జోన్ లోకి వస్తే నిబంధనల ప్రకారం దాన్ని కూల్చి వేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు , రాజ్యసభ మాజీ సభ్యుడు కె.వి.పి రామచంద్రరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు . ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాస్తూ ఆయన చట్టం ప్రకారం నడుచుకునేందుకు తన కుటుంబం సిద్ధంగా ఉందని , తమ సొంత ఖర్చుతో ఎటువంటి దురాక్రమణాలైనా తొలగించే బాధ్యత తీసుకుంటుందని చెప్పారు . ముఖ్యమంత్రి తన ఫామ్ హౌస్ పరీక్షించేందుకు సంబంధిత అధికారులను పంపాలని కూడా కేవీపీ సూచించారు.
PN

**PROTEST:**
గ్రూప్ వన్ సర్వీసెస్ పరీక్షలకు హాజరయ్యే కొంతమంది అభ్యర్థులు ఈరోజు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలోనూ, హైదర్గూడా లోని తెలుగు అకాడమీ లోను నిరసన తెలియజేశారు. గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షకు సరైన ప్రశ్నలను ఖరారు చేయడంలో విఫలమయ్యాయని అంటూ ఈ రెండు కార్యాలయాల ఎదుట పోస్టర్లను వారు అంటించారు. కమిషన్ ఎదురుగా అంటించిన పోస్టర్లో ప్రశ్నలను ఖరారు చేయడంలో కమిషన్ విఫలం కావడంతో గ్రూప్ వన్ పరీక్షలకు ఆటంకం ఏర్పడిందని వారు ఆరోపించారు.
DESK

**BLOOD CAMP:**

హైదరాబాదులోని తెలంగాణ హైకోర్టు ఆవరణలో మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య శిబిరం రక్తదాన శిబిరాన్ని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవ ప్రాధికార సంస్థ మహారాజ పోషకుడు జస్టిస్ అలోక్ ఆరాధ్య ఈరోజు ప్రారంభించారు . న్యాయవాదులు , హైకోర్టు సిబ్బంది హైకోర్టుతో ప్రమేయం ఉన్న ఇతరులకు ఉచిత ఆరోగ్య సేవలు అందించే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చే శారు. ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చి రక్తం అవసరమయ్యే పేదలకు సహాయపడే లక్ష్యంతో రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహిస్తున్నారు. జాతీయ న్యాయ సేవ ప్రాధికార సంస్థ , తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ ప్రాధికార సంస్థ , ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ సంస్థతో కలిసి ఈ రక్తదాన శిబిరం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తోంది.

DESK

**IRENA JOBS:**

మనదేశంలో పునర్వినియోగ ఇంధన రంగంలో మొత్తం ఉద్యోగాల సంఖ్య పదిలక్షలకు చేరుకుందని పునర్వినియోగ ఇంధన మంత్రిత్వ శాఖ తెలియచేసింది. అంతర్జాతీయ పునర్వినియోగ ఇంధన సంస్థ ఐరినా తన 20204 వార్షిక సమీక్ష నివేదికలో ఉటంకించిన ఘనంకాలను ప్రస్తావిస్తూ మంత్రిత్వ శాఖ ఈ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా కోటి 62 లక్షల మంది పని చేస్తున్నారని, భారత తరఫున చెప్పుకోదగ్గ కృషి జరుగుతోందని పేర్కొంది. జలవిద్యుత్ అతిపెద్ద వాటా కలిగి ఉందని నాలుగు లక్షల 53 వేల ఉద్యోగాలు జలవిద్యుత్ రంగాల్లో ఉన్నాయని ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాల సంఖ్యలో 20 శాతం అని మంత్రిత్వ తెలియజేసింది. తమ శాఖ చేస్తున్న ప్రయత్నాల వల్ల పునర్వినియోగ ఇంధన వినియోగం పెరగడమే కాకుండా ఉపాధ్యాయ అవకాశాలు కూడా పెరుగుతున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

NSD

**SC/ST:**

నిజామాబాద్ జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల అత్యాచారాల నివారణ చట్టం కింద పెండింగ్లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నిజామాబాద్ జిల్లా కలెక్టర్ పోలీస్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు . ఈరోజు జిల్లాలో ఈ కేసుల సమీక్ష జరిపిన అనంతరం మాట్లాడుతూ ఆయన అధికారులు వేగవంతంగా ఈ కేసులను పరిష్కరించాలని నెల రోజుల్లో ఒక అపరిష్కృతంగా ఉన్న కేసులు పూర్తయ్యేలాగా చూడాలని ఆదేశించారు.

DESK

**JAC:**

రైతులకు చేసిన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతు కార్యాచరణ కమిటీ ఈరోజు జగిత్యాలలో ఒక నిరసన ప్రదర్శన నిర్వహించింది . చలో కలెక్టరేట్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో జగిత్యాలలో గుమిగూడి కలెక్టరేట్ కార్యాలయం వద్దకు ఊరేగింపుగా వెళ్లి నిరసన ప్రదర్శన నిర్వహించారు . ప్రభుత్వం వ్యతిరేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారు రైతులకు ఇబ్బందులు కలిగించాలని ఆరోపించారు.

పిటిసి, జగిత్యాల

SIRCILLA:

ఫ్యామిలీ డీటెయిల్స్ సర్వే వివరాలు పకడ్బందీగా సేకరించాలని జిల్లా ప్రత్యేక అధికారి , వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం మున్సిపల్ ఐదో వార్డులో కొనసాగుతున్న ఫ్యామిలీ డిజిటల్ సర్వేను జిల్లా ప్రత్యేక అధికారి , వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేలో భాగంగా అధికారులు, సిబ్బంది సేకరిస్తున్న వివరాలు , పత్రాలు పరిశీలించి , పలువురు స్థానికులతో మాట్లాడారు. అధికారులు, సిబ్బంది ప్రతి కుటుంబం వివరాలు తీసుకోవాలని , జనన, మరణ వివరాలు అప్డేట్ చేయాలని సూచించారు. ఫోటోలు తీసుకోవాలని ఆదేశించారు.

పిటిసి, సిరిసిల్లా

MEDAK:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ప్రతి సంవత్సరం క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సీఎం కప్ పేరుతో గ్రామస్థాయి , మండల స్థాయి , జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి లలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి దామోదర్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా క్రీడాకారులకు దీని పైన అవగాహన కల్పించడం కోసం సీఎం కప్ టార్చ్ ర్యాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించబడుతుందని అన్నారు. మెదక్ జిల్లాలో మంబోజిపల్లి బ్రిడ్జి నుండి అవుట్ డోర్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు , క్రీడా సంఘాలు ఒలింపిక్ అసోసియేషన్ వారు , వ్యాయమ ఉపాధ్యాయులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

పిటిసి, మెదక్

**JANGAON:**

నిత్య శ్రామికులు.. పారిశుద్ధ్య కార్మికులు అని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అభిప్రాయపడ్డారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జిల్లాలో ఘనంగా జరిగిన స్వచ్ఛతా హీ సేవా -2024 కార్యక్రమాల ముగింపు ఈరోజు కలెక్టరేట్ లో నిర్వహించగా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులతో మల్టీపర్పస్ వర్కర్ లకు ఇన్సూరెన్స్ ప్రక్రియను పూర్తి చేశామని , జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 వరకు అన్ని మండలాలకు చెందిన 1 ,200 మల్టీపర్పస్ వర్కర్ లకు ఇన్సూరెన్స్ కల్పించామన్నారు. దీంతో రాష్ట్రస్థాయిలో మల్టీ పర్పస్ వర్కర్లకు ఇన్సూరెన్స్ కల్పించడంలో మొదటి స్థానం సంపాదించామన్నారు.

పిటిసి, జనగాం

**JANGAON:**

దసరా లోపు అర్హులైన ప్రతీ కుటుంబానికి హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు, పెన్షన్ లు అందించనున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈరోజు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనపూర్ , చిల్పూర్, జఫర్ గడ్ , లింగాల ఘనపూర్ మండలాలకు చెందిన 71 మంది లబ్ధిదారులకు 19 లక్షల 54 వేల 500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలోనే ఒక్క స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే కల్యాణ లక్ష్మి , సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ ల ద్వారా దాదాపు 1000 మంది లబ్ధిదారులకు 10 కోట్ల రూపాయల ఆర్థిక సహాయన్ని అందజేసినట్లు తెలిపారు.

పిటిసి, జనగాం

**SIRCILLA:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియామకమై తొలిసారిగా కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల కేంద్రానికి శుక్రవారం వచ్చిన సందర్భంగా 44వ జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద పార్టీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.

పిటిసి, జనగాం

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 4th Oct, 2024**

**SDP:HR**



**TIRUPATI HEARING**: The Supreme Court has ordered to constitute an independent Special Investigation Team (SIT) to investigate the allegations regarding use of adulterated ghee in preparing Prasadam laddus at Tirumala Tirupati Temple. The independent SIT will include two CBI officers and two Andhra Pradesh police officers and a senior officer Food Safety and Standrad Authority of India (FSSAI). The probe will be supervised by CBI director. Hearing various petitions in the case today, the Top Court said, it has not observed anything on merits of allegations and counter-allegations in the matter and the decision of the Court should not be used as a political battleground. It clarified that it is passing the order to assuage feelings of crores of devotees of Tirumala temple deity. The Court was hearing various petitions filed by senior BJP leader Subramanian Swamy, Rajya Sabha MP and former Chairman TTD YV Subba Reddy and historian Vikram Sampath along with spiritual discourse speaker Dushyanth Sridhar. NSD 14

**KTR:** Bharat Rashtra Samithi (BRS) working president K. T. Rama Rao said today that chief minister Revanth Reddy's "lies" on farm loan waiver have once again stand exposed as the State Agriculture minister Tummala Nageswara Rao's statement on loan waiver proved that the chief minister made false claims on the scheme. Rama Rao said in a statement that agriculture minister's statement that loans of 20 lakh farmers were yet to be waived exposed the 'lies' the chief minister.BRS leader alleged that Congress government betrayed the farmers by not fully implementing the loan waiver scheme. He said government also did not give financial assistance to farmers under Rythu Bandhu scheme. Agriculture Minister said yesterday that out of 65.56 lakh farmers, 22 lakh farmers availed loan waiver and the rest will also be extended the benefit soon. X 11

**LETTER:** Congress senior leader and former Rajya Sabha member KVP Ramachandra Rao urged Chief Minister Revanth Reddy that any portion of his Aziznagar farmhouse should be demolished if it is located within the buffer zone or Full Tank Level (FTL). In an open letter to Chief Minister, Ramchandra Rao said that his family is prepared to comply with the law and take responsibility for removing any encroachments at their own expense. He requested Chief Minister to send the concerned officials to inspect his farmhouse. PN 7

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 4th Oct, 2024**

**PROTEST:** A few Group – I services aspirants today demonstrated their protest by putting posters at Telangana Public Service Commission (TGPSC) office in Nampally and at Telugu Akademi in Hyderguda for its inability to frame proper questions and answers for Group – I services preliminary test. A poster in front of the Commission gate questioned the Commission failure to frame standards questions, causing issues for Group – I examinations. DESK 6

**IRENA JOBS:** Union Ministry of New and Renewable Energy has said that the total number of jobs in India's renewable energy sector reached over 10 lakh last year. Citing the data released by the International Renewable Energy Agency - IRENA in its 2024 Annual Review, the Ministry said that global workforce in the sector has grown to around 1 crore 62 lakh with India making a notable contribution. Hydropower has been the largest contributor with around 4 lakh 53 thousand jobs, accounting for 20 percent of the global total. The Ministry said the efforts by the department not only drive renewable energy adoption but also create significant job opportunities. NSD 9

**HC-HYDRA:** The Telangana High Court today refused to stay demolitions undertaken by the Hyderabad Disaster Response Assets Protection Agency (HYDRA) during Dasara festival. However, the High Court also sent a notice to the Telangana government directing them to respond within four weeks with reasons for going ahead with demolition drive in Hyderabad, without adhering to legal provisions or issuing notices to the owners of the residential properties etc. The division bench of the High Court, comprising Chief Justice Alok Aradhe and Justice J Sreenivas Rao, declined plea by Dr KA Paul, petitioner in the PIL seeking court orders to restrain HYDRA from going ahead with the demolitions in Hyderabad. It sent notices to the Principal Secretary to the government, the Municipal Administration department and Commissioner of HYDRA AV Ranganath.DESK 12

**VHP:** The Vishwa Hindu Parishad (VHP) welcomed the Supreme Court directive to appoint a 5-member independent investigation committee into the Tirupati Laddu adulteration case. In a statement, VHP National Spokesperson Dr Ravinuthala Shashidhar said the VHP has been demanding an independent probe into the controversy ever since it came to light. PN 5



**BLOOD CAMP:** Telangana High Court Chief Justice & Patron-in-Chief State Legal Services Authority, Justice Alok Aradhe inaugurated the "Multi Speciality Health Camp & Blood Donation Camp" on High Court Premises in Hyderabad today. The initiative aims to provide free health services to advocates, staff Members and others associated with the High Court. The aim and objective of conducting blood donation camp is to

help the patients who visit Osmania General Hospital for treatment and to meet the necessity of requirement of blood to the poor persons in urgency. The camp was organized, under the aegis of National Legal Services Authority and Telangana State Legal Services Authority, in collaboration with Osmania General Hospital & Nirmaan Organization (NGO). PN

**SC/ST:** State Scheduled Castes and Scheduled Tribes Commission Chairman Bakki Venkataiah directed Nizamabad District Collector and Superintendent of Police to take appropriate measures to clear pending cases concerning the Scheduled Castes and Scheduled Tribes (Prevention of Atrocities) Act in the district. Venkataiah held a review meeting on SC/ST (Prevention of Atrocities) Act cases in the district today. He said officials should specially review the matter and resolve the pending cases expeditiously and added that efforts should be made to clear all the pending cases within one month. DESK 8

**REV. SITHARAMAN-KAUTILYA:** Union Finance Minister Nirmala Sitharaman has emphasised government's commitment to fiscal discipline. Speaking at the Kautilya Economic Conclave 2024 in New Delhi this morning, the Finance Minister said, the fiscal deficit is estimated to decline further from 5.6 per cent in Financial Year 2024 to 4.9 per cent in 2025. She added that the commitment to fiscal discipline will not only help keep bond yields in check, but will translate to lower economy-wide borrowing costs. The Union Finance Minister also said Poor, Women, Youth and Farmers are the largest stakeholders and beneficiaries of the growth process towards Viksit Bharat. She noted that by 2047, the Viksit Bharat will usher prosperity not just to Indians but to the rest of the world by becoming central to a vibrant exchange of ideas, technology and culture. NSD 12



**JAC:** The Farmers Joint Action Committee (JAC) today organised a demonstration in Jagtial town demanding that the State government implement its electoral promises made to the farming community.As part of 'Chalo Collectorate' programme, farmers from different mandals of the district gathered in the town in big numbers and took out a rally to the Collectorate office and staged dharna. The agitating farmers raised slogans against the government and the Chief Minister Revanth Reddy for creating troubles to the farming community. PTC/JGL 7

**HEADLINES**

1. Supreme Court orders to constitute an independent Special Investigation Team to investigate allegations on use of adulterated ghee in preparing Prasadam laddus at Tirumala Tirupati Temple.

2. Union Finance Minister Nirmala Sitharaman emphasize government's commitment to fiscal discipline.
3. BRS working president Taraka Rama Rao criticise chief minister Revanth Reddy for lying on farm loan waiver scheme.
4. Total number of jobs in India’s renewable energy sector reaches over 10 lakh says ministry.

**ORDER**

TIRUPATI HEARING –VHP - SITHRAMAN KAUTILYA – KTR- HC HYDRA

**BREAK**

LETTER - PROTEST – BLOOD CAMP – IRENA JOBS – SC/ST – JAC – OTHER ITEMS IF ANY…